సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో 21 మందికి మంజూరైన రూ. 9 లక్షల 25 వేల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ శనివారం అందజేశారు.

- మెహిదీపట్నం

ప్రైవేట్ దవాఖానల్లో శస్త్ర చికిత్స చేయుకున్న పలువురికి మాజీమంత్రి హరీశ్‌రావు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.లక్షా 90 వేల చెక్కులను శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.

- గోల్నాక

లంగర్‌హౌస్ బుజిలి మహంకాళి అమ్మవారి ఘటాన్ని బాపూనగర్, శివాలయం ప్రాంతాల్లో ఊరేగించారు. బస్తీ పెద్దలు మల్లేశ్, గడ్డి కరణ్ పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బి.పరమేశ్ ఆధ్వర్యంలో కన్వీనర్ అరవింద్, కోశాధికారి మధు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

పనులు సకాలంలో పూర్తి చేయండి

మెహిదీపట్నం, జూలై 20 : ప్రజలకు అభివృద్ధి పనులు అందించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శనివారం సాయంత్రం జోనల్ కమిషనర్ కార్యాలయంలో జడ్సీ అనురాగ్ జయంతి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. జియాగూడలో ఉన్న కమేశా అభివృద్ధి, బుల్కాపూర్ నాలాలో పూడిక తీత పనులు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ అంశాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో డీసీ శశిరేఖ, ఈఈలు లాల్‌సింగ్, వెంకటశేషయ్య, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ పాల్గొన్నారు.

నీటి కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు

ప్రజలకు కలుషిత నీటి సరఫరాను అరికట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకి చౌరస్తాలో తాగునీటి పైపులైన్‌కు జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. టోలిచౌకి చౌరస్తా సమీపంలో కలుషిత నీటి సరఫరాపై ఫిర్యాదు రాగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించడంతో అధికారులు మరమ్మతులు చేపట్టారు. పనులను ఎమ్మెల్యే శనివారం జల మండలి అధికారులతో కలిసి పరిశీలించారు.

సీపీఎల్ రోడ్డులో వరద నిలుచే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డీసీ మారుతీ దివాకర్

బతుకమ్మకుంట లోతట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

లోతట్టు ప్రాంతాల పరిశీలన

అంబర్‌పేట, జూలై 20 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట తదితర లోతట్టు ప్రాంతాలను కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి పరిశీలించారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తగా నాలాల్లో దగ్గరుండి పూడికను తీయించారు. బస్తీవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, జె.బాల్‌రాజు, వెంకటరమణరాజు, ట్యూషన్ శేఖర్, గోవిందు అర్జున్ పాల్గొన్నారు.

వరద నిలువకుండా చర్యలు

వరద నిలువకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ పేర్కొన్నారు. అంబర్‌పేట సీపీఎల్ రోడ్డులో వరద నిలిచే ప్రాంతాన్ని డీఈ రఘుతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రతి డివిజన్‌కు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వరదనీరు 15 నిమిషాల్లో సాఫీగా వెళ్లేలా చూస్తున్నామని తెలిపారు. నల్లకుంట ఓల్డ్ రామాలయం వద్ద నాలాలో చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు నాలాపై జాలీలు ఏర్పాటు చేస్తున్నమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గోల్కొండలో నేడు ఐదో బోనం పూజ

గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న ఆషాఢ బోనాల పూజలలో ఆదివారం (21 వ తేదీ) ఐదో బోనం పూజ జరుగనున్నది. ఐదో బోనం పూజ కోసం ఆమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పువ్వులతో సుందరంగా తీర్చిదిద్దారు. ప్రజలు పూజలలో అందరికి సహకరించాలని ఈవో శ్రీనివాస్ రాజు కోరారు.

- మెహిదీపట్నం

అంగన్‌వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

గాంధీనగర్ డివిజన్‌లోని వి.వి.గిరి నగర్ కమ్యూనిటీ హాల్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం కార్పొరేటర్ పావని ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం అందజేసే విధానం, గర్భిణులు, బాలింతలకు అందచేస్తున్న పాలు గుడ్లు ఆహార పదార్థాల వివరాలు తెలుసుకున్నారు. ఏవైనా సదుపాయాలు అందకపోతే వెంటనే తన దృష్టికి తేవాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, బీజేపీ నాయకులు సాయికుమార్, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

విద్యా, వైద్యానికి పెద్ద పీట

చిక్కడపల్లి, జూలై 20 : విద్యా, వైద్యానికి ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) పెద్దపీట వేస్తున్నదని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శనివారం ఆర్యవైశ్య భవన్‌లో ఐవీఎఫ్ 11 వార్షికోత్సవం, ముషీరాబాద్ నియోజకవర్గం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం కార్యక్రమం, తలసేమియా బాధితులకు రక్తదానం చేసే వారికి సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఐవీఎఫ్ ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు వీరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గుప్తా, మహిళా అధ్యక్షురాలు సితారతో పూర్తి స్థాయి కమిటీ చే ప్రమాణ స్వీకారం చేశారు. ఐవీఎఫ్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహ, వెంకటేశ్, ముసీరాబాద్ కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, సరస్వతి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

తెలంగాణ ఫిషరీస్ కో – ఆపరేటివ్ సోసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని శాంతినగర్ కాలనీలోని పశు సంవర్ధక శాఖ ఆవరణలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, తెలంగాణ గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, నిర్మలా జగ్గారెడ్డి, గంగపుత్ర సంఘాల నాయకులు, వివిధ జిల్లాల మత్స్యకారుల సంఘాల నాయకులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

- అబిడ్స్ / సుల్తాన్‌బజార్

తోటి విద్యార్థి ఆదిలాబాద్‌కు ఎంపీగా కావడం గర్వకారణమని 1989 బ్యాచ్ బీఈడీ పూర్వ విద్యార్థులు కె. సంపత్‌కుమార్, రత్నం, మశ్చేంద్ర, అమర్‌నాథ్ అన్నారు. శనివారం ఫతే దాన్ క్లబ్‌లో ప్రభుత్వ కాంప్రిహెన్సివ్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బీఈడీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిలాబాద్ ఎంపీ, కళాశాల పూర్వ విద్యార్థి జీ నగేశ్ వారి యోగ క్షేమాలు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ నగేశ్‌ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శాలిని, సీత,నరహరి,రామ నందయ్య, అమర్‌నాథ్,రాఘవయ్య,బాల్‌రెడ్డి, ఇంద్రసేనారావు పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్

ఖేలో హైదరాబాద్ అథ్లెటిక్స్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి : గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన 3వ చార్మినార్ చాలెంజ్ ఖేలో హైదరాబాద్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో యువ అథ్లెట్లు అదరగొట్టారు. శనివారం జరిగిన బాలుర అండర్–18.. 400మీటర్ల రేసులో రోచన్ 56.81 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచాడు. మిగతా విభాగాల్లో దేవిశ్రీ, ప్రశంస, వైష్ణవి, అక్షియ, కుశిక, ఆస్తిక్, రామ్‌చరణ్, జోషువా, హృషికేశ్ విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మిపతి, రాజేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, ఖాజా మొయినుద్దీన్ విజేతలకు పతకాలు ప్రదానం చేశారు.

బోనాలకు ఆహ్వానం

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో జరిగే అంబర్‌పేట మహంకాళి బోనాల జాతరకు రావాలని సేవా సమితి ప్రతినిధులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేశారు. సమితి ముఖ్య సలహాదారుడు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, జాయింట్ సెక్రటరీ చెంగలి సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దోమకొండ కిశోర్, పంజాల వెంకట్‌గౌడ్, సునీల్‌గౌడ్ ఆహ్వానపత్రం అందించిన వారిలో ఉన్నారు.

- అంబర్‌పేట

కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ హరిదాస్‌నగర్‌లో నిర్వహించే బోనాలకు రావాలంటూ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బోనాల నిర్వాహకులు కోడూరి శ్రీధర్ సాగర్ ఆహ్వానించారు. ఆ మేరకు మేయర్‌ను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు.

- మెహిదీపట్నం

అభినందనలు

కాంగ్రెస్ హయాంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె. కేశవరావు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులుగా నియమితులై పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

- అబిడ్స్

పౌర గ్రంథాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలి

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రంథాలయ నిరుద్యోగ సంఘం అభ్యర్థులు

సుల్తానాబజార్, జూలై 20: పౌర గ్రంథాలయాల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ గ్రంథాలయ నిరుద్యోగ సంఘం కోరింది. శనివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. నిరుద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ.. 35 ఏండ్లుగా పబ్లిక్ లైబ్రరీల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్న నేపథ్యంలో స్టేట్ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ,రీజినల్ పబ్లిక్ లైబ్రరీ,తాలుకా పబ్లిక్ లైబ్రరీ, మండల పబ్లిక్ లైబ్రరీ, విలేజ్ రిపబ్లిక్ లైబ్రరీల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్–3, గ్రేడ్– 4 పోస్టులను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న 1000 నుంచి 1500 కు పోస్టులు తగ్గకుండా భర్తీ చేయాలని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ ఇచ్చేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జానయ్య, శంకర్, కట్టయ్య, సాయిలు, వైఎం గిరి, మాధవీలత,శ్రీనివాస్, చంద్రశేఖర్, ధన్‌రాజ్ ఉన్నారు.

పద్మశాలి బిజినెస్ నెట్‌వర్క్ కమిటీ ఫౌండర్ చైర్మన్‌గా శ్రీనివాస్

అంబర్‌పేట, జూలై 20 : పద్మశాలి బిజినెస్ నెట్‌వర్క్ కమిటీ ఫౌండర్ చైర్మన్‌గా గంజి శ్రీనివాస్ నేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నగరంలో కార్యవర్గ సమావేశం, ఎన్నిక జరిగింది. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా విపనగండ్ల, తూముకుంటకు చెందిన శ్రీనివాస్ 2007లో వనపర్తి పట్టణ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా, 2010లో మహబూబ్‌నగర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2012లో తెలంగాణ పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా, 2015 నుంచి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2018లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘాన్ని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉన్నారు. 2022లో గంజి పరివార్ ట్రస్ట్ ఏర్పాటు చేసి దానికి కూడా వ్యవస్థాపక అధ్యక్షుడిగా పని చేశారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్న పద్మశాలీలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఆయా సంస్థల అధిపతులతో సమావేశం నిర్వహించి పద్మశాలి బిజినెస్ నెట్‌వర్క్ కోర్ కమిటీని సమావేశ పరిచారు. కోర్ కమిటీ ప్రతినిధులు గంజి శ్రీనివాస్ నేతను చైర్మన్‌గా ఎన్నుకున్నారు.

22 నుంచి వరాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

చిక్కడపల్లి, జూలై 20 : గాంధీనగర్ డివిజన్‌లో జవహర్‌నగర్‌లోని శ్రీ వరాల పోచమ్మ ఆలయం 7వ వార్షికోత్సవాన్ని 22 నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎ.కనకరాజు యాదవ్ తెలిపారు. శనివారం దేవాలయం వద్ద విలేకరులతో కనకరాజు, చైర్మన్ సి.హెచ్. నిరంజన్, కోశాధికారి బండారు శ్రీరాములు మాట్లాడారు. 22న ఉదయం గణపతి హోమం, నవగ్రహపూజ, కళశ పూజ, చండి హోమం, 12: 30 గంటలకు కుంకుమార్చన, 23న సాయంత్రం గంగ తెప్ప, పుట్టబంగారం, 24 న వరాల పోచమ్మ తల్లి కల్యాణం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.యేసురత్నం, ఉపాధ్యక్షుడు సి.హెచ్. సాయిలు, పంతులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నది



ధర్నాలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, జూలై 20 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని, అధికార దుర్వినియోగం జరుగుతుందని ఆరోపించారు. నిరుద్యోగులకు మద్దతుగా బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ ధర్నా వద్ద చేపట్టిన నిరుద్యోగ మహాధర్నా నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ శాసనసభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు హాజరయ్యారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారని.. ఎక్కడపోయాయని, జాబ్ క్యాలెండర్ మర్చిపోయారని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు కొనసాగుతున్నాయని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అమలు చేసే దమ్ము ఉంటేనే హామీలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కాసాని వెంకటేశ్వర్లు , సాయి ప్రసాద్, గణేశ్, మహేశ్ పాల్గొన్నారు.

హామీలు వెంటనే అమలుచేయాలి

మాట్లాడుతున్న సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కార్యకర్తలు

కాచిగూడ, జూలై 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు డిమాండ్ చేశారు. నగర బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నేడు ఖైరతాబాద్ పరిధిలోని జయా గార్డెన్‌లో నిర్వహించనున్న జిల్లా కార్యవర్గ సమావేశంలో కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అమృత, ఆనంద్‌గౌడ్, నందకిశోర్ యాదవ్, సందీప్, వనం రమేశ్ పాల్గొన్నారు.

కొత్త చట్టాలు అభినందనీయం

సుల్తాన్ ఉల్ ఉలూం కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ బి.నర్సింహశర్మ, తదితరులు

బంజారాహిల్స్, జూలై 20 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలు బాగున్నాయని.. కొత్త చట్టాలు తీసుకురావడం అభినందనీయమని హైకోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ బి.నర్సింహశర్మ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం కాలేజీలో అన్‌లాకింగ్ 'కొత్త దిశలు –భారతదేశం యొక్క కొత్త క్రిమినల్ చట్టాలు' పై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. మహిళలు, పిల్లలకు ప్రస్తుతం కొత్త చట్టాలలో ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. జీరో ఎఫ్ఐఆర్‌తో పాటు ఈ–ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదుచేసుకునే వెసులుబాటు ఈ చట్టాల్లో కల్పించినట్లు తెలిపారు. ఏండ్ల తరబడి కేసులు సాగకుండా ప్రతి కేసుకు నిర్దిష్ట సమయాన్ని కేటాయిస్తూ రూపొందించబడ్డాయని తెలిపారు. టెర్రరిస్ట్ కార్యకలాపాలు, ఉద్దేశపూర్వకంగా నేరాలు చేసేవారికి కఠిన శిక్షలు ఉంటాయ న్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రస్తుతం సెక్షన్లలో బాధితులను ఆస్పత్రిలో చేర్చి పోలీసులకు సమాచారం ఇచ్చిన వారికి శిక్ష తగ్గుతుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వెళ్లిపోయే వారికి కఠిన శిక్షలుంటాయన్నారు. టెక్నాలజీ సంబంధిత వీడియో, ఆడియో టెక్నికల్ ఎవిడెన్స్‌లకు గతంలో పోలిస్తే ప్రస్తుత చట్టాలలో ప్రాధాన్యతనిచ్చారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఓయూ లా కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ జీబీ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త చట్టాలు పారదర్శకంగా.. సరళతరంగా ఉన్నాయన్నారు. చట్టాలను సంక్షిప్తంగా వివరించారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణమాచారి, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వరి పాల్గొన్నారు.

శ్రీశైలం దేవస్థానం ఆహ్వానం మేరకు ఆరేండ్ల గోనె నారాయణి కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి శభాష్ అనిపించుకుంది. దేవస్థానం వారు నారాయణి నృత్య ప్రదర్శనకు ముగ్ధులై అభినందించి జ్ఞాపిక బహూకరించారు.

- అంబర్‌పేట /కాచిగూడ

సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ చంద్ర మోహన్‌ను సన్మానించిన రాష్ట్ర కురుమ యువ సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్ కుమార్, శోభా పాండేతో పాటు జెస్‌రాం, లక్ష్మణ్

- కార్వాన్

దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారానికి అందెశ్రీ ఎంపిక

తెలుగు యూనివర్సిటీ : శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ప్రతి ఏడాది ప్రదానం చేస్తున్న మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారానికి 2024కు గాను ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీని ఎంపిక చేసినట్లు భాషా నిలయం గౌరవకార్యదర్శి టి. ఉడయవర్లు తెలిపారు. 23న సాయంత్రం 6 గంటలకు భాషా నిలయం ఆడిటోరియంలో అందెశ్రీకి పురస్కారం కింద పదివేల నగదు, జ్ఞాపిక, శాలువాతో సన్మానిస్తామన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి.రమణాచారి అధ్యక్షతన జరుగనున్న కార్యక్రమంలో శాసన మండలి అధ్యక్షులు గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొంటారని వెల్లడించారు.

రేపు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు సినారె పురస్కారం

రసమయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి జయంతిని జూలై 22న నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు రసమయి అధ్యక్షులు డాక్టర్ ఎం.కె. రాము తెలిపారు. సినారె పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. టి.ఎస్.ఐ.డి.సి. చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, విద్యావేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సినారె గీతాలను గాయకులు ఆలపించి సంగీతప్రియులను అలరించనున్నారని రాము తెలిపారు.

సాహితీ పురస్కారాలు ప్రకటించిన శాంతా–వసంతా ట్రస్టు

శాంతా – వసంతా ట్రస్టు 2024కు గాను సాహితీ పురస్కారాలను శనివారం ప్రకటించింది. ప్రముఖ రచయిత, కాలమిస్ట్ ఎం.ఎస్. ప్రసాద్‌కు డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి ఉత్తమ సాహితీవేత్త పురస్కారం, అన్నమయ్య సాహితీ పరిశోధకులు గంధం బసవ శంకరరావుకు కోడూరు వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారానికి ఎంపిక చేసినట్లు ట్రస్టు కార్యదర్శి టి. నవీన్ వెల్లడించారు. అబిడ్స్ తిలక్‌రోడ్డులోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో ఆగస్టు 3న సాయంత్రం 6 గంటలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు, శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.